# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 357 | హైదరాబాద్ | శనివారం | 14-06-2025 | పేజీలు: 08 | వెల 4/-



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


# రేవంత్ రెడ్డి సిద్ధమా..?
# కేటీఆర్ సవాల్..

కేటీఆర్ ఘాటు స్పందన

ఏసీబీ నోటీసులపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపాటు

ఫార్ములా ఈ నిధులపై వివాదం.. రూ.44 కోట్ల వ్యవహారంపై స్పష్టత కోరిన కేటీఆర్



**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

ఫార్ములా ఈ కేసులో ఈ నెల 16న ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ అధికారులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు.

తన పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పరిపాలన చేతకాని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటీసుల పేరుతో నాటకాలు ఆడుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడనీ, కానీ

...మిగితా2లో

## పురపాలికలను తీవ్రంగా వేధిస్తున్న సిబ్బంది కొరత..

వంద రోజుల ప్రణాళిక సాగేనా!

మున్సిపల్ శాఖలో 121 మందికి ప్రమోషన్లు

45 రోజులైనా ఇవ్వని పోస్టింగ్‌లు



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు రాజకీయ
## కక్ష సాధింపే




## తెలంగాణలో 28 బార్లకు లాటరీ ప్రక్రియ పూర్తి..

జీహెచ్ఎంసీ పరిధిలో అధిక స్పందన

జీహెచ్ఎంసీలో 24 బార్లకు 3,520 దరఖాస్తులు

లాటరీ ద్వారా రూ.36.68 కోట్ల ఆదాయం

అధికంగా విజయం సాధించిన హైదరాబాద్, నల్గొండ అభ్యర్థులు



## ప్రమాద స్థలంలో బ్లాక్ బాక్స్ లభ్యం..

- అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం
- వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపిన ఘటన
- టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలిన విమానం
- తాజాగా ఘటనా స్థలంలో బ్లాక్ బాక్స్ లభ్యం..?




## కేటీఆర్‌కు నోటీసులు... తీవ్రంగా స్పందించిన కవిత

- ఇది రాజకీయ కక్ష సాధింపేనని తీవ్ర ఆరోపణ
- ఎన్ని కుట్రలు పన్నినా వెరవబోమని స్పష్టీకరణ
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచుతామన్న కవిత



## కేంద్రం ఉగ్రవాదులతో కాల్పుల విరమణ చేసుకుంది.. మావోయిస్టులతో చర్చలకు వస్తలేదు..

ఎడ్ల గురువా రెడ్డి14వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని..

కేంద్రం ఉగ్రవాదులతో కాల్పుల విరమణ చేసుకుంది.

విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించడం దురదృష్టకరం: కూనంనేని



## నా ఎన్నికల్లో అందరూ కష్టపడ్డారు..

ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి తుమ్మల..

నా ఎన్నికల్లో అందరూ కష్టపడి పని చేశారు, రేపు మీ ఎన్నికలు వస్తున్నాయి..

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది: మంత్రి తుమ్మల



# రేవంత్ రెడ్డి సిద్ధమా..? కేటీఆర్ సవాల్..

మొదటిపేజీ తరువాయి

ఈ చిల్లర చేష్టలు, పనికిరాని డ్రామాలతో ప్రతినిత్యం తెలంగాణ ప్రజల గొంతుకై పోరాడుతున్న మమ్మల్ని అడ్డుకోలేరని ఈ దద్దమ్మ సీఎం, ఈ వైఫల్యాల కాంగ్రెస్ సర్కారు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు.

ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండిఏ అధికారిక బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా, సాధికారికంగా పంపిన రూ. 44 కోట్లు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు తనకు ఈరోజు పంపించాడని కేటీఆర్ తెలియజేశారు. హైదరాబాద్ నగరానికి తెలంగాణకు ఎంతగానో పేరు తీసుకువచ్చిన ఫార్ములా ఈ రేసును అర్ధాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫార్ములా ఈ సంస్థ వద్ద ఉన్న రూ. 44 కోట్లు ప్రజాధనాన్ని వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం ఉద్దేశాపూర్వకంగా పక్కనపెట్టి, నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారన్నారు. తనకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చిన, విచారణ పేరుతో సాగదీసినా ఫార్ములా ఈ అంశం సంపూర్ణ పారదర్శకంగా జరిగిందని, ఈ విషయం అందరికీ తెలుసు అని కేటీఆర్ అన్నారు.

ఈరోజు తాజాగా మరోసారి ఇదే అంశంలో ఏసీబీ తనకు నోటీసు ఇచ్చిందని తెలిపిన కేటీఆర్, చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానన్నారు. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్ లో ఉందన్న విషయం గుర్తు చేసిన కేటీఆర్, ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి గారి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా అని సవాలు విసిరారు. లై డిటెక్టర్ టెస్టుకు నేను సిద్ధం, నువ్వు సిద్ధమా రేవంత్ రెడ్డి అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా సూటిగా ప్రశ్నించారు.

ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం కావాలన్నారు. లై డిటెక్టర్ పరీక్ష ద్వారా ఎవరు నేరస్తులు తెలంగాణ ప్రజలు తేల్చేందుకు అవకాశం ఇయ్యాలన్నారు కేటీఆర్.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు రాజకీయ కక్ష సాధింపే

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు రాజకీయ కక్ష సాధింపే హైదరాబాద్ : ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు.

తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారు అనడానికి కేటీఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనం. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న కేటీఆర్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి ఈ నోటీసులు పంపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బీఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఫార్ములా ఈ రేసింగ్ తో తెలంగాణ ప్రతిష్ట పెరిగింది. పెట్టుబడులు కూడా వచ్చాయి. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కేటీఆర్‌పై మీ నోటిసుల ప్రతాపం..? 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయాడు. అలాంటిది బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్ కి తీసుకొని వచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యాను ఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టుబడులను ఆకర్షించారు. అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చాయని హరీశ్‌రావు గుర్తు చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపింది. అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చిందని స్పష్టమైతున్నది. రేవంత్ రెడ్డి.. నువ్వు ఎన్ని రకాలుగా వేధించినా నీ వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బీఆర్ఎస్ ఆపదు అని హరీశ్‌రావు తేల్చిచెప్పారు

# పురపాలికలను తీవ్రంగా వేధిస్తున్న సిబ్బంది కొరత..

- **వంద రోజుల ప్రణాళిక సాగేనా!**
- **మున్సిపల్ శాఖలో 121 మందికి ప్రమోషన్లు**
- **45 రోజులైనా ఇవ్వని పోస్టింగ్‌లు**

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళిక అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఊపందుకోవాల్సిన సమయంలో పరిపాలనలోని లోటుపాట్లు ప్రతిబంధకంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రెగ్యులర్ మున్సిపల్ కమిషనర్లు లేక ఇన్‌చార్జిలే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

మున్సిపల్ శాఖలో 121 మందికి 45 రోజుల క్రితమే ప్రమోషన్లు కల్పించినా నేటికీ పోస్టింగులు ఇవ్వకపోవడంతో సిబ్బంది కొరత మరింత తీవ్రమైంది. ఈ పరిస్థితుల్లో వంద రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించడం పెను సవాల్‌గా మారింది. సుస్థిర పట్టణాభివృద్ధి సాధనే లక్ష్యంగా వంద రోజుల ప్రణాళిక అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

'ఒక చర్య ఒక మార్పు' అనే నినాదం, 'ప్రజలే ముందు' అనే విధానం, పరిశుభ్రత ఆరోగ్యమే లక్ష్యంగా ఈ నెల 2 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 51 అంశాలతో యాక్షన్ ప్లాన్ అమలుచేయనున్నారు. ఎటువంటి విపత్తునైనా ఎదురొనే సామర్థ్యం గల పట్టణాలను రూపొందించడమే ఈ ప్రణాళిక లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి తెలిపారు.

**వర్షా కాలం వేళ సిబ్బంది కొరత**

వంద రోజుల ప్రణాళికలో భాగంగా మురుగు కాలువలు, నాలాలు, ఓపెన్, భూగర్భ డ్రైనేజీల్లో పూడికతీత పనులు, ముంపు ప్రాంతాల్లో డ్రైనేజీలను శుభ్రం చేయడంతోపాటు మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపట్టనున్నారు. పారిశుద్ధ్య నిర్వహణతోపాటు ప్రజారోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. వన మహోత్సవంలో మొక్కలు నాటనున్నారు. నల్లా కనెక్షన్లు ఆన్‌లైన్‌లో నమోదుచేయడం, కొత్త కనెక్షన్లు ఇవ్వడం, ఇంటి పన్ను, ఆస్తి పన్ను.. ఇలా 51 అంశాలను ఈ ప్రణాళికలో చేర్చారు.

కానీ, సిబ్బంది కొరత లక్ష్య సాధనకు ఆటంకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖలో 121 మందికి ప్రమోషన్లు కల్పించింది. ఇందులో గ్రేడ్3లో 56 మంది, గ్రేడ్2లో 42 మంది, గ్రేడ్1లో 12 మంది, సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్లుగా 11 మంది ఉన్నారు. 45 రోజుల క్రితమే వీరికి ప్రమోషన్లు ఇచ్చినా, ఇప్పటివరకు పోస్టింగులు ఇవ్వలేదు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ శానిటేషన్ వంటి కీలక విధులు సమర్థంగా నిర్వహించడం కష్టసాధ్యంగా మారుతున్నది. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచిఉన్నది. శానిటేషన్ ప్రక్రియ సమర్థంగా సాగాలంటే పదోన్నతులు లభించిన వారి సేవలను త్వరితగతిన వినియోగించుకోవాల్సి ఉన్నది.

# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు.. తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ కవిత

- **ఇది రాజకీయ కక్ష సాధింపేనని తీవ్ర ఆరోపణ**
- **ఎన్ని కుట్రలు పన్నినా వెరవబోమని స్పష్టీకరణ**
- **ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచుతామన్న కవిత**

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి నోటీసులు జారీ చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆమె ఆరోపించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కవిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

"రాజకీయ కక్ష సాధింపులో భాగంగా మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను" అని ఆమె పేర్కొన్నారు. "మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు.

మరోవైపు, ప్రజా గాయకుడు గద్దర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించిందని కవిత తీవ్రంగా విమర్శించారు. ప్రతి సందర్భంలోనూ గద్దర్ పేరును ప్రస్తావించే కాంగ్రెస్ ప్రభుత్వం, ఆయన పేరు మీద ఇస్తున్న సినిమా అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

"ప్రజా గాయకుడు గద్దర్ గారిని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రతి సందర్భంలో గద్దర్ పేరును జపం చేసే కాంగ్రెస్ ప్రభుత్వం, వారి పేరు మీద ఇస్తున్నటువంటి సినీ అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటో లేకపోవడం బాధాకరం" అని కవిత పేర్కొన్నారు. కనీసం అవార్డుల పంపిణీ కార్యక్రమంలోనైనా ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆయనను గౌరవించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# నా ఎన్నికల్లో అందరూ కష్టపడ్డారు.. రేపు మీ ఎన్నికల్లో కలిసి పని చేసుకోండి..

- **ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి తుమ్మల..**
- **నా ఎన్నికల్లో అందరూ కష్టపడి పని చేశారు, రేపు మీ ఎన్నికలు వస్తున్నాయి..**
- **గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది: మంత్రి తుమ్మల**

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**



ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి కార్యక్రమాల కోసం కామంచికల్ రోడ్ కావాలని సత్యం కోరారు.. ఇందిరమ్మ ప్రభుత్వం రేవంత్ రెడ్డి హయాంలో అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుంది.. నా ఎన్నికల్లో అందరూ కష్టపడి పని చేశారు, రేపు మీ ఎన్నికలు వస్తున్నాయని అంతా కలిసి పని చేసుకోండి అని సూచించారు. పాత పథకాలను నడిపిస్తూనే కొత్త పథకాలను అందిస్తున్నాం..ఇంకా కొన్ని చేయాల్సి ఉంది, తప్పకుండా చేద్దాం మంచి రోజులు వస్తున్నాయి, వర్షాలు ముందే వచ్చాయి.. మీ గ్రామానికి సంబంధించి చాలా అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయని చేద్దాం అని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

ఇక, మీ ఇండ్లు తాతలు తండ్రులు కట్టినవి, రోడ్డు వెడల్పు కోసం మీ స్థలాలు కొంత పోతాయి అర్థం చేసుకోండి అని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వంకాయలపాటి వెంకయ్య ఊరు ఆయన వెళ్ళేప్పుడు ఏమైనా పట్టుకుని వెళ్ళారా అని చెప్పారు. నేను గ్రామానికి ఒకసారి వస్తా వెళ్తా.. గ్రామాల్లో ఉండేది మీరు శుభ్రంగా ఉంటే ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.. ఆసుపత్రికి వెళ్తే ఒక ఎకరం అమ్మవలసి వస్తుంది, అందుకే పరిశుభ్రంగా ఉండండి.. ప్రజలంతా ఖమ్మంలో ఉంటే మంచిది అనే భావన వచ్చింది.. ముఖ్యమంత్రినీ అడిగి ఇంకా 100 కోట్ల రూపాయలు తెచ్చిన పరిశుభ్రంగా ఉండాల్సిన బాధ్యత మీది అని మంత్రి నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో 28 బార్లకు లాటరీ ప్రక్రియ పూర్తి..

- **జీహెచ్ఎంసీ పరిధిలో అధిక స్పందన**
- **జీహెచ్ఎంసీలో 24 బార్లకు 3,520 దరఖాస్తులు**
- **లాటరీ ద్వారా రూ.36.68 కోట్ల ఆదాయం**
- **అధికంగా విజయం సాధించిన హైదరాబాద్, నల్గొండ అభ్యర్థులు**

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో 28 కొత్త బార్లకు గాను ఈరోజు ఆబ్కారీ శాఖ లాటరీ పద్ధతిలో లబ్దిదారులను ఎంపిక చేసింది. ఈ లాటరీ ప్రక్రియ శుక్రవారం నార్సింగ్‌లోని ది అడ్రస్ కన్వెన్షన్స్ అండ్ ఎగ్జిబిషన్ హాల్లో ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరి కిరణ్ నేతృత్వంలో నిర్వహించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 24 బార్లకు 3,520 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోని నాలుగు బార్లకు మరో 148 దరఖాస్తులు అందాయి. మొత్తం 28 బార్లకు 3,668 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు వెల్లడించారు.

ఈ లాటరీ ప్రక్రియ ద్వారా రాష్ట్ర ఎక్సైజ్ శాఖకు రూ.36.68 కోట్ల ఆదాయం లభించింది. లాటరీలో హైదరాబాద్, నల్గొండ జిల్లాలకు చెందిన అభ్యర్థులే ఎక్కువగా విజయవంతం అయినట్టు తెలుస్తోంది. కొంతమంది అభ్యర్థులు రెండు బార్లకు దరఖాస్తు చేయగా, ఒక్క దానికి ఎంపిక కావడం గమనార్హం. మరోవైపు, 148 దరఖాస్తులు చేసిన వ్యక్తికి కేవలం ఒక్క బార్ మాత్రమే దక్కడం విశేషం. కార్యక్రమానికి ముందు అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించినవారికి రెండు నిమిషాల మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు. కార్యక్రమం మొత్తం సజావుగా, పారదర్శకంగా ముగిసిందని అధికారులు తెలిపారు.



# ప్రమాద స్థలంలో బ్లాక్ బాక్స్ లభ్యం..

- **అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమాన ప్రమాదం**
- **వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపిన ఘటన**
- **టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే కుప్పకూలిన విమానం**
- **తాజాగా ఘటనా స్థలంలో బ్లాక్ బాక్స్ లభ్యం..?**


**అహ్మదాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. తాజాగా.. విమానం కూలిపోయిన ప్రదేశం నుంచి బ్లాక్ బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ఓ పోలీసు అధికారి వ్యాఖ్యలను ఉటంకిస్తూ వెల్లడించింది. అయితే.. ఈ బ్లాక్ బాక్స్ విమానం ఢీకొట్టిన భవనం పైకప్పుపై లభ్యమైనట్లు తెలిసింది.

కాగా.. ఇప్పటివరకు ఈ ప్రమాదానికి గల కారణమేంటనే దానిపై స్పష్టత రాలేదు. అయినప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు పేర్కొన్నారు.

**బ్లాక్ బాక్స్ అంటే ఏంటి?**

సాధారణంగా విమానాల్లోని బ్లాక్ బాక్స్, కంప్యూటర్ హార్డ్‌డిస్క్ వంటిదని చెప్పుకోవచ్చు. విమానంలో జరిగే ప్రతి విషయాన్ని ఇది రికార్డ్ చేసుకుంటుంది. కేవలం కాక్‌పిట్‌లోని సంభాషణలే కాకుండా రేడియో ట్రాఫిక్, సిబ్బందితో జరిపే చర్చలు, పైలట్ల అనౌన్స్‌మెంట్, పైలట్లు ప్రైవేట్‌గా జరిపే సంభాషణలను సైతం రికార్డ్ చేస్తుంది. విమాన వేగం, ఎత్తు, ఇంజిన్ థ్రస్ట్ మొదలైన విమాన డేటాను అందిస్తుంది. విమానం బయలు దేరినప్పటి నుంచి ల్యాండ్ అయ్యేదాక ప్రతీది ఇందులో రికార్డ్ అవుతుంది.






# కేంద్రం ఉగ్రవాదులతో కాల్పుల విరమణ చేసుకుంది.. మావోయిస్టులతో చర్చలకు వస్తలేదు..


- **ఎడ్ల గురువా రెడ్డి14వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని..**

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ మరణించడం దురదృష్టకరం: కూనంనేని

సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువా రెడ్డి 14 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చలు నడిపేందుకు సిద్ధంగా ఉంది.. కానీ నక్సలైట్స్ తో చర్చలకి ముందుకు రావడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. మావోయిస్టులను ఉగ్రవాదుల కంటే దారుణంగా మోడీ సర్కార్ చూస్తుందని విమర్శలు గుప్పించారు.

ఇక, కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంజనీర్స్ దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదు అని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కేసీఆర్ సంపన్నమైన రాష్ట్రాన్ని కాళేశ్వరం కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారు అని ఆరోపించారు. అలాగే, ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలుపుతున్నాం.. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ఫెయిల్ అయింది.. మాజీ ముఖ్యమంత్రి ప్రమాదంలో మరణించడం దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోంది.. బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయవద్దు అని కూనంనేని సూచించారు.





## మండల మహిళా సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

**నూతన అధ్యక్షురాలుగా గుండగాని జమున**



**తుంగతుర్తి, జూన్ 13(ప్రజాక్షేత్రం):** మహిళ స్వయం సహాయక సంఘాలకు నూతన మండల సమాఖ్య సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కొత్త బైల ప్రకారం రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని సమాఖ్య సంఘం కార్యాలయంలో ప్రస్తుత అధ్యక్షురాలు నాగమ్మ కార్యదర్శి పార్వతమ్మ అధ్యక్షతన సమైక్య పదాధికారులు ఎన్నికలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న 27 స్వయం సహాయక సంఘాలకు గాను 19 గ్రామ సంఘాల నుండి అధ్యక్షులు హాజరు అయ్యారు.ఆసక్తి ఉన్న మహిళలకు సమావేశం నిర్వహించి, ఏకగ్రీవంగా ఎన్నికకు మద్దతు తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు గా తూర్పు గూడెం గ్రామానికి చెందిన గుండగాని జమున,ప్రధాన కార్యదర్శిగా అన్నారం గ్రామానికి చెందిన మమత, కోశాధికారిగా సంగెం గ్రామానికి చెందిన మల్లిక లు ఎన్నికయ్యారు. ఈ కమిటీ పదవి కాలం 2 సంవత్సరాలు కొనసాగనున్నట్లుగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కొమ్ము రాంబాబు,సిసి రామయ్య, స్వయం సహాయక మహిళలు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో మధ్యాహ్నం దంచి కొట్టిన వర్షం ఆనందంలో రైతులు

**తుంగతుర్తి జూన్ 13(ప్రజాక్షేత్రం):** తుంగతుర్తి లో శుక్రవారం మధ్యాహ్నం దంచి కొట్టిన వర్షం. గత పది రోజులుగా ఎండ తీవ్రత తో అల్లాడిన ప్రజలు ఈ వానతో ఉపశమనం పొందారు. ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు చోటుచేసుకుని ఒక్కసారిగా మధ్యాహ్నం వర్షం పడిందని స్థానికులు తెలిపారు. మరోపక్క ఈ వర్షంతో వానాకాలం పంటలకు సన్నద్ధమవుతున్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు. వ్యాపారులు వర్షం రాకతో ఆనందంలో ఉన్నారు.



## ఆయిల్ పామ్ గెలల నాణ్యత యాజమాన్య పద్ధతుల పైన రైతులకు శిక్షణ

**తుంగతుర్తి జూన్ 13(ప్రజాక్షేత్రం):** ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు ప్రాథమిక దశ లోనే సరైన యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే మంచి దిగుబడి సాధించ వచ్చు అని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జే హరీష్ అన్నారు. శుక్రవారం మండలం లోని కేశ్వపురం గ్రామం లో సాగు చేస్తున్న తూము వెంకన్న, సత్యనారాయణ ల ఆయిల్ పామ్ తోటలో గెలల కోత, నాణ్యత ప్రమాణలా పైన రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులు యాజమాన్యం పద్ధతులు పాటించినట్లు అయితే దీర్ఘ కాలం పాటు మంచి దిగుబడి సాధించి ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. ఆయిల్ పామ్ తోటలు నీటి ఎద్దడి కీ గురికాకుండా చూసుకోవాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ఎరువులు వేసి నట్లు అయితే నాణ్యమైన దిగుబడి వస్తుందన్నారు. ఉద్యాన శాఖ ద్వారా తోటల సాగు కూ ప్రోత్సాహం అందిస్తున్నరని రైతులు రాయితిలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో జూనియర్ మేనేజర్ వి శశి కుమార్,పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, యనగందుల రమేష్, నాగరాజు,రైతులు కేశవ్ రెడ్డి, తూము రమేష్, సత్యనారాయణ, నర్సయ్య, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...

- పీసీసీ కార్యవర్గంలో బడుగుబలహీన వర్గాలకు ప్రాధాన్యత...
- భూభారతి చట్టంతో రైతుల సమస్యలకు పరిష్కారం...
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుగాల కిష్టారెడ్డి వెల్లడి..



**చిగురుమామిడి జూన్ 13(ప్రజాక్షేత్రం):** రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మెప్పు పొందుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుగాల కిష్టారెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుండగా ఇందుకు ఇటీవల ఏర్పాటు చేసిన మంత్రివర్గం, పిసిసి కార్యవర్గాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఒకటి రెండు శాతం ఉన్న కులాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వగా, అందుకు భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దళితులకు, బీసీలకు పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా చారిత్రాత్మక నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో కొత్తకొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత బస్సు సౌకర్యం, రూ 500కే వంట గ్యాస్ సిలిండర్, 200యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు ఒకేసారి మూడు నెలల ఉచిత సన్నబియ్యం అందజేత వంటి కార్యక్రమాలను ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి బయటపెడుతున్నట్లు చెప్పారు. ధరణిని రద్దుచేసి భూభారతి 2025చట్టాన్ని అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని చెప్పారు.

# నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థల వ్యాపారం

- మున్సిపల్ కమిషనర్ కు వినతి
- బుక్స్ లు, బ్యాగులు , యూనిఫాంలో అక్రమ విక్రయాలను అరికట్టండి.
- పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ కమిటీ డిమాండ్.

**చేవెళ్ల జూన్ 13(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేటు విద్యా సంస్థల బుక్స్, బ్యాగులు, యూనిఫాం అక్రమ విక్రయాలను, విద్యా వ్యాపారని అరికట్టాలని దానితోపాటు ఎటువంటి ట్రేడింగ్ లైసెన్స్, లేకుండా సేట్టర్స్లో పెడుతూ నిబంధనలకు విరుద్ధంగా అధిక రేట్లకు నోటు పుస్తకాలు, పుస్తకాలు అమ్మిస్తున్న ప్రైవేటు స్కూల్ యజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకొని షాప్స్ ను వెంటనే సీజ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) తరపున మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కే.రాజేష్ మాట్లాడుతూ చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థలు ట్రేడింగ్ లైసెన్స్ లేకుండా ఒరిజినల్ బిల్స్ ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంతో బుక్స్, యూనిఫామ్ షూస్, బ్యాగ్స్, స్టేషనరీ సామాన్లని... బయట సెటర్లో పెట్టి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తెలియజేయడం జరిగింది. వాటిని వెంటనే సీజ్ చేసి వాటికి సంబంధించిన పాఠశాలల పైన




చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు చేవెళ్ల డివిజన్ ఉపాధ్యక్షుడు న్యాలట అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్ ఉన్నారు.

## ఎల్వెర్తి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**శంకర్‌పల్లి జూన్ 13(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుని శాంతి అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వర్తి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని ఆధ్వర్యంలో విద్యార్థులతో సామూహిక అక్షర అభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, ఉపాధ్యాయులు పద్మ, యాదగిరి, ఏఏపిసి మంగ, సంతోష, విజయలక్ష్మి, అంగన్వాడీలు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ..

**జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

**మహబూబాబాద్, జూన్ 13(ప్రజాక్షేత్రం):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ నేతృత్వంలో శుక్రవారం డోర్నకల్ మండలంలోని సర్వర్, మసూద్ లు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న చికిత్స విదానాన్ని పరిశీలించగా ఎలాంటి అర్హతలు లేకుండా రోగుల కు స్టెరాయిడ్ ఇంజక్షన్లు, ఆంటీ బయాటికులు, సెలైన్ బాటిల్స్ ఎక్కించే ఐ.వి స్టాండ్ లను మరియు ఇంతకు ముందు వాడిన సెలైన్ బాటిల్స్ గుర్తించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారు నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు.ఈ సందర్బంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ కేంద్రాలపై అనేక ఆరోపణలు రావడం జరిగిందని డోర్నకల్ లో నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స వైద్యము చేయు వ్యక్తులు ఆర్.ఎం.పి వారి స్థాయికి మించి వైద్యము చేయుచున్నట్లుగా అనేక ఆరోపణలు వస్తున్నాయని వారు అందించే వైద్యము వలన అనేక మంది రోగులు వివిధ రకములగా అనారోగ్యం పాలవుతున్నారని, మెడికల్ షాప్ నిర్వహిస్తు దాని వెనుక చికిత్స కేంద్రాలను నిర్వహిస్తున్నారనే సమాచారం వుందని రానున్న కాలము లో మరిన్ని దాడులు నిర్వహించి కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని హెచ్చరికలు జారీ చేశారు.ప్రథమ చికిత్స నిర్వాహకులు తమ పేరు ముందు "డాక్టర్" అని వ్రాసుకోకూడదని వారు నిర్వహించు చికిత్స కేంద్రం ముందు సూచిక బోర్డ్ లపై "ఫస్ట్ ఎయిడ్ సెంటర్" లేదా "ప్రథమ చికిత్స కేంద్రము" అని మాత్రమే ప్రదర్శించవలెనని అన్నారు. క్లినిక్, ఆసుపత్రి, నర్సింగ్ హోం, మెడికల్ సెంటర్ లేదా మరే ఇతరమైన పేర్లతో సూచిక బోర్డ్ లను ప్రదర్శించరాదని వారు స్వయముగా రోగనిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజెక్షన్లు చేయుట గాని చేయరాదని వారు స్వయముగా రోగులకు ఎటువంటి వైద్య మందుల చిట్టీని (ప్రిస్క్రిప్షన్ స్లీప్) వాడకూడదని, వారు రోగులకు స్వంత సెలైన్ బాటిల్స్ యెక్కించుట గాని బెడ్స్ నిర్వహణ గాని చేయరాదని వారు రోగులకు ఇన్ పేషంట్ వైద్యం, ల్యాబ్ ల నిర్వహణ (రక్త, మూత్ర పరీక్ష కేంద్రం) చేయరాదని వారు రోగులకు అధిక మోతాదు మందులు వాడడం, రక్త పరీక్షలు చేయడం, అబార్షన్లు చేయుట, కాన్పులు నిర్వహించడం వంటివి చేయరాదని, వారు రోగులను ప్రలోభ పరచి అనవసరమైన వైద్యం కొరకు ఉన్నత కేంద్రములకు సిఫార్స్ చేయుటగాని, బలవంతంగా పంపించుటగాని చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ లు అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధికి నాబార్డ్ విశేష కృషి...

- నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్...
- నాబార్డ్ సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న ప్రజలు..


**పెగడపల్లి జూన్ 13(ప్రజాక్షేత్రం):** రైతు ఉత్పత్తిదారుల సంఘాల అభివృద్ధికి నాబార్డ్ విశేష కృషి చేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయభాస్కర్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోనీ రాజారాంపల్లే గ్రామంలో పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డెయిరీ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ను నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ భాస్కర్ పొన్నగుట్ట డెయిరీ పాలకేంద్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాబార్డ్ సీజీఎం ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రైతులు సమిష్టి కృషితో ఏ పని చేసినా అది సద్వినియోగం అవుతుందని పిలుపునిచ్చారు. పొన్నగుట్ట ఏపీఓలో 641మంది సభ్యులు సభ్యత్వాలను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క సభ్యుడు 2000రూపాయల చొప్పున వాటాదనాన్ని చెల్లించరని, ఈ చెల్లించిన వాటాదనంతో పొన్నగుట్ట డైరీ ఎపిఓ వారు పాల సేకరణ కేంద్రం ను, దాన కేంద్రంను దీనితోపాటు రైతులకు విస్తృతమైన సేవలు అందించడం కోసం ఇన్పుట్ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.అలాగే ఈ 12లక్షల 82వేల రూపాయలకు సమానమైన ఈక్విటీ గ్రంటును నాబార్డు ద్వారా బిజినెస్ డెవలప్మెంట్ అసిస్టెన్సీ కొరకు వ్యాపార అభివృద్ధి కొరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.సుమారు 70మందితో పాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని,ఈ పాలసీకరణ కేంద్రంలో 641మంది కూడా రానున్న రోజుల్లో పాలను పోయడం జరుగుతుందన్నారు.ఈ పోషణ పాలతో విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ బ్రాండింగ్ పేరుమీద మార్కెటింగ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే వాటి విలువ ఆధారిత ఉత్పత్తులు పాలు పెరుగు నెయ్యి పన్నీరు లస్సి వీటితోపాటు ప్యాకింగ్ మిషన్ బల్క్ కూలింగ్ సెంటర్ ను,కోల్డ్ స్టోరేజ్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.వీటికి సంబంధించిన పిఎంఎఫ్ఎంఈ సబ్సిడీ స్కీములను ఎపిఓ ఉపయోగించుకోవాలని సూచించారు.అలాగే పశువుల దాన కొరకు డిఎంఆర్ టోటల్ మిక్సర్ కలిగిన శైలెజు మొదలైన దానాలు నాబార్డ్ జనరల్ మేనేజర్ గణపతి మాట్లాడుతూ ఏపీవో ద్వారా కూడా ఎపిఓ బిజినెస్ ఫ్యూచర్ ప్లాన్లు టిఎంఆర్ మిక్సర్ ప్లాంట్, ప్యాచరైజ్డ్ ప్యాకేజింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు. పొందుపరచడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎంలు ఎస్ జయప్రకాష్ ఏం దిలీప్ చంద్ర వీరితోపాటు ఎపిఓ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు, ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రమోషన్ ఇన్స్టిట్యూషన్ సీఈవో పెండ్లి సంపత్ కుమార్,జనవికాస కోఆర్డినేటర్ రాజు, వాటర్ కూడా ఎపిఓ సీఈఓ రమ్య పొన్నగుట్ట పిఓ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య...

**జెఇఇ అడ్వాన్స్డ్ మైన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం**

**మహబూబాబాద్, జూన్ 13(ప్రజాక్షేత్రం):** శుక్రవారం నెల్లికుదురు ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందుతున్నదని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాస రెడ్డి, ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ ఖాదిర్ షరీఫ్ లు అన్నారు. జెఇఇ అడ్వాన్స్డ్ మైన్స్ లో రాష్ట్ర స్థాయిలో 1446 ర్యాంక్ సాధించిన బానోత్ సోమన్న, డైట్ సెట్ లో ప్రతిభ కనబరిచిన పరమేశ్వరి ని ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌సౌకర్యం కూడా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా చదువవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీను, కవిరాజు, రఘురాం, నాగేశ్వర రావు, శ్రీనివాస్, సుధాకర్, మహేందర్, రామ్మూర్తి, బాబు, యాకన్న, సతీష్, అనిల్ కుమార్, సుభాష్ అధ్యాపకేతర బృందం సైదా, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**మేడ్చల్ జిల్లా జూన్ 13(ప్రజాక్షేత్రం):**

దుండిగల్ మున్సిపల్ పరిధి గండిమైసమ్మలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ ఆధ్వర్యంలో గండి మైసమ్మ చౌరస్తా వద్ద కళా జాతర కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారుల బృందం తడి చెత్త పొడి చెత్త పైన అవగాహన కార్యక్రమం మరియు పాటల రూపంలో వినిపించారు మ. అదేవిధంగా ప్లాస్టిక్ బ్యాన్, పరిసరాల పరిశుభ్రత మొదలగు వాటిపైన పాటల రూపంలో కళాకారులు అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి. సాత్విక్ , వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య..!

**పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**

**సుల్తానాబాద్,జూన్ 13,(ప్రజాక్షేత్రం):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి తెలిపారు. గర్రెపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ గౌతమి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అశోక్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సుల్తానాబాద్ మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ మండల ప్రాథమిక పాఠశాల గర్రెపల్లి యందు విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయని ఇట్టి సదుపాయాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని,ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నారని,పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ అందిస్తున్నారని అన్నారు. అలాగే గర్రెపల్లి పాఠశాలలో తల్లిదండ్రులు అన్ని కార్యక్రమాల్లో చక్కగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఫర్నిచర్, లైబ్రరీ పుస్తకాలను మరియు డిజిటల్ విద్యను ప్రారంభించారు.




## భూమి అక్రమంగా కబ్జా


**ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేత**

**వలిగొండ,జూన్ 13(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం పరిధిలోని 13062025 శుక్రవారం రోజున అరూరు గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కి అరూరు గ్రామం వేద శ్రీ వెంచర్ దగ్గర గల 409 సర్వే నంబర్ గుట్టలకు అనుకోని ఉన్న భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమిస్తున్నారని అట్టి భూమికి సర్వే చేయించి హద్దు రాళ్ళు నాటించగలరు . గుట్టకు అనుకోని ఉన్న మట్టిని కూడా తీసుకొని వెళ్లకుండా ఉండాలి అని MRO, DT, RI గారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. మరియు బద్ధం రామకృష్ణ రెడ్డి కాలనీ పక్కన బోడ గుట్ట చుట్టూ కూడా హద్దు రాళ్ళు నాటించగలరు అని వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఇట్టి అరూరు గ్రామంలో గుట్టలు, బొడ్లు, గొర్రెలు, మేకలు , పశువులు మేపుకుంటూ ఊరి ప్రజలు జీవనోపాధి పొందుతున్నారని. తెలియజేయటం జరిగింది.




## తెలంగాణ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్ నీ కలిసిన రహీమ్ షరీఫ్

**నారాయణపురం,జూన్ 13(ప్రజాక్షేత్రం):**



వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోతు రామచంద్ర నాయక్ తెలంగాణ శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండి రహీం షరీఫ్ హైదారాబాద్ లోని వారి నివాసంలో రామచంద్ర నాయక్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంఎల్ఏ గిరిజన బిడ్డ రామచంద్ర నాయక్ నీ డిప్యూటీ స్పీకర్ గా నియమించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

- **1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లు బఫర్ జాబితా కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలి**
- **అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు**
- **జిల్లాలో పర్యటించి,పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు పొంగులేటి,దుద్దిల్ల,ఎమ్మెల్యేలు**



**పెద్దపల్లి,జూన్ 13,(ప్రజాక్షేత్రం):**

రాజకీయాలకతీతంగా పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, లతో కలిసి పెద్దపల్లి జిల్లాలో పర్యటించి ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన పోలీసు స్టేషన్ కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. పెద్దపల్లి పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం చందపల్లి రాంపల్లి గ్రామంలో నిర్మించిన 466 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలతో సత్సంబంధాలు ఉంటూ సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు పెద్దపెల్లి ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. సన్న బియ్యం లో పురుగులు ఉన్నాయని కొందరు రాజకీయాల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని,ప్రజలు అటువంటివారిని ఇసడించు కుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చే చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి.పెద్దపల్లి జిల్లా పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం 1000 ఇండ్లు బఫర్ క్రింద అదనంగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు.ఐటీ శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందుతుందంటే పెద్దపల్లి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం, 200 కోట్లతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇండియా గురుకులాల నిర్మాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 2023 ఎన్నికల కంటే ముందే 450 మంది లబ్ధిదారులను డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో కోసం నిర్ణయించామని, అక్కడ మౌలిక సదుపాయాలు లేని కారణంగా గత 18 నెలల కాలంగా లబ్ధిదారులు ఇండ్లలో వెళ్లలేకపోయారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డి.ఎం.ఎఫ్.టి, అమృత్ పథకాల కింద నిధులను వినియోగించుకొని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు.ఓదెల, శ్రీరాంపూర్ మండలాలలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పన పనులు జరుగుతున్నాయని వాటిని పూర్తి చేసిన వెంటనే అందిస్తామని అన్నారు. పెద్దపల్లిఎమ్మెల్యేవిజయరమణారావుమాట్లాడుతూ 4.5 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు , డ్రైనేజీ వ్యవస్థ అంటే మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేస్తున్నమని అన్నారు.

## దయాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిత్తం

**ఆత్మకూర్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

ఘన నివాళులు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని ఆయన అభిమానులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రెండో వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనేకమంది రాజకీయ నాయకులను తయారుచేసిన మహానుభావుడుగా పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు పేదల గుండెల్లో ఇప్పటికే గుర్తుగా ఉండిపోయాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు ఆత్మకూరు మాజీ సర్పంచ్ కట్టెల మండి రాములు, మేడపల్లి బాలకృష్ణారెడ్డి, జూరాల తిరుపతయ్య గౌడ్, ఎస్.టి.డి శ్రీనివాసులు, గాలి పంపు శ్రీనివాసులు, రామలక్ష్మారెడ్డి, దేవరపల్లి కురుమన్న, జురాల రవి, బాల కిష్ట పురం వెంకటేష్, చాకలి సత్యనారాయణ, ఖానాపురం లచ్చన్న గౌడ్, కొండాపురం కురుమూర్తి, విశ్వం, రవి, మేస్త్రి వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు




## లోతుకుంట గ్రామంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం

వలిగొండ,జూన్ 13(ప్రజాక్షేత్రం):యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో, అంగన్వాడీ కేంద్రంలో బడి కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ బాలమని ప్రారంభించారు ఆమె మాట్లాడుతూ మూడు నుండి ఐదు సంవత్సరంల లో పిల్లలను అంగన్వాడి కేంద్రం పంపించి వారి చదువుకు తోడ్పడు అందించాలని అన్నారు.ఈ అంగన్వాడి కేంద్రంలో ఆటలతో పాటు విద్యను అదేవిధంగా పౌష్టికాహారాన్ని ఇస్తామని ఆమె తెలిపారు.



## ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే విలేకరులకు ఘన సన్మానం

- **జర్నలిస్టుల సేవలు మరువలేం**
- **మండల అధ్యక్షుడు ఎస్ కె చిన్నారెడ్డి**

**ఆర్మూర్,జూన్13 (ప్రజాక్షేత్రం):** నావనాథ పురం ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ఆర్మూర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంజీవ్ పార్ధమ్ చౌల్ సందీప్ ల సమక్షంలో శుక్రవారం వ్యవసాయం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు అలాగే చేపూర్ తాజా మాజీ సర్పంచ్ ఇందుర్ సాయన్న చేపూర్ మాజీ ఎంపిటిసి జన్నపల్లి గంగాధర్ కూడా రెండు ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిన్నారెడ్డి మాజీ సర్పంచ్ సాయన్న మాజీ ఎంపీటీసీ జన్నెపల్లి గంగాధర్ లు మాట్లాడుతూ. సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుతుండే వ్యక్తులు జర్నలిస్టులని వారుఅన్నారు. సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర చిరస్మరణీయమని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాయి బాబా గౌడ్, చేపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసర శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్. కొంతం మురళి,చిట్టీ రెడ్డి,చేపూర్ మాజీ ఉపసర్పంచ్ కటికె శ్రీనివాస్,న్యాయవాది సింధుకర్ చరణ్,పాల్గొన్నారు.అలాగే రెండు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సందీప్ సంజీవ్ పార్దేమ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంత పెద్ద గొప్ప సన్మానం చేయడం గౌరవంగా భావిస్తున్నామని అలాగే మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి మాజీ సర్పంచ్ ఇందుర్ సాయన్న. మాజీ ఎంపీటీసీ గంగాధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు రాజేశ్వర్ గౌడ్. రాజేష్. గౌరవ అధ్యక్షుడు అమృతల శ్రావణ్. కార్యదర్శి తమ్మి వినోద్. ఉపాధ్యక్షుడు గంధం చిరంజీవి. కోశాధికారి లిక్కి శ్రావణ్ సంయుక్త కార్యదర్శి ముఖేష్ సలహాదారులు మహేష్. షికారి శ్రీనివాస్.ఆర్మూర్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు జాన రమేష్. కోశాధికారి అబ్దుల్ అజీమ్ పాషా. ఈసీ మెంబర్లు చేతన్,సామ మురళి తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ మాట అంగన్వాడి బడిబాట

**వలిగొండ,జూన్ 13(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలం అంగన్వాడి బడిబాట పట్టణ కేంద్రంలో, అంగన్వాడి కేంద్రం నెంబర్ 1 వలిగొండ గ్రామంలో శుక్రవారం రోజున ,అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ, మూడు నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరినీ ,ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఆమె కోరారు.అదే విధంగా అంగన్వాడీలో చిన్నారులకు ఆటపాటలతో పాటు విద్యను అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.అలాగే చిన్నారులకు పౌష్టికారమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం నెంబర్ 1 టీచర్ బల్లెపు వసంత చిరిక స్వాతి, వేముల హరిత, తులసి,ఆయా పోలేపాక సుశీల తదితరులు పాల్గొన్నారు.





## అరూరు గ్రామంలో భూభారతి దరఖాస్తులను స్వీకరిస్తున్న డిప్యూటీ తహసిల్దార్

**వలిగొండ,జూన్ 13(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామములో అరూరు రెవెన్యూ పరిధిలోని గ్రామాల రైతుల నుండి భూభారతి రెవెన్యూ సదస్సులో రైతుల భూ సమస్యలపై ఈ సదస్సులో రైతులు భూ సమస్యలను, పరిష్కరించుకోవడానికి వారి వద్ద ఉన్న ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని దానిని పరిశీలించి తదుపరి వారి సమస్యలను పరిక్షిస్తామని ఆమె తెలిపారు.

## అవినీతి పునాదులపై అదనపు అంతస్తులు...

- **50వ వార్డులో జీవీఎంసీ అండదండలతో అక్రమ కట్టడం**
- **అడ్డు రాకుండా టౌన్ ప్లానింగ్ కు భారీ ముడుపులు...**



**మురళీనగర్,జూన్ 13(ప్రజాక్షేత్రం):**జీవీఎంసీ జోన్ 5 పరిధి,50వ వార్డు మురళి నగర్ లో అక్రమ కట్టడానికి టౌన్ ప్లాన్ అధికారులు కొమ్ము కాస్తున్నారు. అవినీతి పునాదులపై అదనపు అంతస్తులు కడుతున్న జీవీఎంసీ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. 39 8 42/2 గల నిర్మిస్తున్న నూతన భవనం ప్లానింగ్ విరుద్ధంగా కట్టడమే కాకుండా జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండిపడుతున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ప్లానింగ్ సెక్రటరీ నుండి పై అధికారుల వరకు భారీగా ముడుపులు ఇచ్చామని బహిర్గతంగానే వినిపిస్తున్నాయి. కనీసం అక్రమ నిర్మాణం కడుతున్నప్పటికీ, ఇసుక దుమ్ము అటుగా వెళుతున్న బాటసారిలపై డెబ్రాసి పడుతున్న కూడా కనీసం గ్రీన్ మ్యాట్ వెయ్యాలన్న నిబంధన కూడా పాటించడం లేదు. ఎవడైతే నాకేంటి అన్న విధంగా భయం లేకుండా అక్రమ నిర్మాణాన్ని జోరుగా సాగిస్తున్నారు. సింహాచలం దేవస్థానం స్థలం కూడా కొంత ఆక్రమించినట్టుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇష్టానుసారంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుకు భారీ ముడుపులు చెల్లించడం వలన ఎటువైపు జీవీఎంసీ అధికారులు కన్నెత్తి కూడా చూడటం లేదు. జీవీఎంసీకి అదనపు అంతస్తు పేరిట రావలసిన కోట్లాది రూపాయలు గండి కొడుతున్న అక్రమ బిల్డర్లను అరికట్టే విధంగా అవినీతి అధికారులపై వేటు వేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అలాగే అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గుజరాత్ విమాన ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరం.

**మృతుల కుటుంబాలను కేంద్రం అన్ని విధాలా ఆదుకుంటుంది.**
**బిజెపి బీసీ నేత మూల వెంకట్రావు.**



విశాఖపట్నం,జూన్ 13(ప్రజాక్షేత్రం) : గుజరాత్ లో గురువారం మధ్యాహ్నం జరిగిన విమాన ప్రమాదం ఘటన అత్యంత దురదృష్టకరమని బిజెపి బీసీ నేత మూల వెంకటరావు ఆవేదన వెలిబుచ్చారు. అహ్మదాబాద్ నుండి బయలుదేరిన నిమిషాల్లోనే విమానం ప్రమాదానికి గురి కావడం అందులో 241 మంది ప్రయాణికులు మృత్యువాత పడటం విచారకరమని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం బీజే మెడికల్ కాలేజీ పై పడి మరో 20 మంది విద్యార్థులు దుర్మరణం చెందారని విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మృత్యువాత పడటం బాధాకరమని మూల వెంకటరావు తెలిపారు. మృతుల కుటుంబాకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే విమానయాన సంస్థ టాటా సన్స్ మృతులకు భారీ నష్టపరిహారం ప్రకటించిందని అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఆదుకుంటుందని వెల్లడించారు ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించిందని త్వరలోనే వివరాలు తెలుస్తాయని తెలిపారు. అత్యంత దురదృష్టకరమైన గుజరాత్ విమాన ప్రమాద ఘటన భారతీయులను కలచివేసిందని ప్రతి ఒక్కరూ బాధితులకు సానుభూతి తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారని తెలియజేశారు.

## వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి విరాళం ఇచ్చిన ఎన్.ఆర్.ఐ

**నిజామాబాద్,జూన్ 13(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండల కేంద్రంలో శ్రీ వేయి నామాల వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు ఆలూర్ నుండి అమెరికాలో నివాసం ఉంటున్న గుర్రం త్రివేణి మల్లేష్ గౌడ్ 1,15,000/ ఒక లక్ష పదిహేను వెయ్యిల రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పెద్ద మనసుతో విరాళం ఇచ్చిన మల్లేష్ గౌడ్ కుటుంబ సభ్యులను సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో దాతలతో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి,మెడికల్ స్వామి,అర్జున్ గౌడ్,మహేందర్,సతీష్,సింగిడి చిన్నగంగారం ,నడకుడ గంగారెడ్డి,చిలక శ్రీనివాస్,అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ.. సంక్షేమ అభివృద్ధిని అమలు చేస్తూ..!

- **శాంతి భద్రతల నిర్వహణ చాలా కీలక అంశం**
- **ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రులు పొంగులేటి,దుద్దిల్ల,ఎమ్మెల్యేలు,సీపీ**
- **మండలంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలి: పెద్దపల్లి ఎమ్మెల్యే**



**ఎలిగేడు,జూన్ 13,(ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అదే సమయంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావులతో కలిసి ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...**

మండల ఏర్పాటుకు కృషిచేసిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతే ఇక్కడ పోలీస్ స్టేషన్ వచ్చిందని అన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టాల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు పెద్దపల్లి ఎమ్మెల్యే గా ఉన్నారని మంత్రి అభినందించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గత పాలకులు విచిన్నం చేసినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు.ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

**మంత్రి వర్యులు దుద్దుల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...**

మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నేడు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు అత్యాధునిక సదుపాయాలతో ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.సామాన్య ప్రజలకు కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులు నిర్వహిస్తున్నారని, గ్రామ స్థాయి నుంచి పక్కాగా శాంతి భద్రతలు నిర్వహించేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. పోలీస్ స్టేషన్ కు చాలా తక్కువ మంది రావాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని ,మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రి లో ప్రసవించిందని,ప్రభుత్వ ఆసుపత్రి ను ఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించారు.

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ...**

ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 57వ మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిర్లక్ష్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించి నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మండల ఆఫీసు, తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ప్రజా పాలనలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలిగేడు మండల ప్రజల కోసం రాబోయే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ...**

రామగుండం కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్ లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మంత్రి వర్యుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు.ఎలిగేడు మండలంలో 12 గ్రామ పంచాయతీల పరిధిలో గల 20వేల జనాభాకు ఉపయోగపడేలా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, 20 కిలోమీటర్ల ఏరియా పరిధిలో పోలీస్ స్టేషన్ నడిపించుకు నేందుకు అవసరమైన పోలీస్ సిబ్బంది ఎస్ఐ సిఐలను కేటాయించామని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను ఎలా రిసీవ్ చేసుకోవాలి అనే దానిపై సంపూర్ణ శిక్షణ సిబ్బందికి అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్,డీసీపీ కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణ శ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ ,ప్రజా ప్రతినిదులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాడుతో కొట్టి.. బుల్లెట్ బండి ఎక్కించి యువకుడి పై దాడి

- **మోర్తాడ్ లో యువకుడి పై అమానుష దాడి.**
- **ఒక వర్గానికి చెందిన 40 మంది కలిసి దాడి చేశారు.**
- **దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**ఆర్మూర్,జూన్ 13(ప్రజాక్షేత్రం):** బైంసా ఘటనను తలపించేలా ముదిరాజ్ యువకుడి పై ఓ వర్గం యువకులు అమానుష దాడి చేశారు.నడిరోడ్డు మీద ఉన్న బైకును పక్కకు జరపాలని కారులో ఉన్న యువకుడు చెప్పడమే తప్పైంది.నీ అయ్యా జాగీర అంటూ రాడుతో తలపై కొట్టి కాలు నుజ్జు నుజ్జు అయ్యేలా బుల్లెట్టు బండి ఎక్కించి అమానుషంగా కొట్టారు. మోర్తాడ్ మండల కేంద్రంలో ఈ అమానుష ఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..మోర్తాడ్ మండల కేంద్రంలో రాత్రి 9 గంటలకు రొయ్యల సురేష్ (39) వేరే గ్రామంలో పని ముగించుకొని గ్రామంలోని ఒక కిరాణా దుకాణం వద్ద కారు ఆపాడు.ఆ కిరాణా షాప్ వద్ద కారు వెనకాల నడిరోడ్డు మీద ఓ వర్గం యువకులు బుల్లెట్ బండిని ఆపారు. కారుపై వెళ్తుండగా రోడ్డుపై అడ్డంగా ఉన్న బైక్ ను పక్కకు జరపాలంటూ కారు డోరు తీసి సురేష్ వారికి చెప్పాడు.ఈ క్రమంలో నువ్వేంటి చెప్పేదంటూ మొదట ఇద్దరు యువకులు దాడి చేశారు. వెంటనే ఒక వర్గానికి చెందిన సుమారు 40 మంది యువకులు అక్కడకు చేరుకొని తల వెనుక భాగం, వీపు,కడుపు,మూతి మీద తీవ్రంగా కొట్టారు.ఈ దాడిలో నాలుగైదు పండ్లు దెబ్బతిని,పెదవి చిట్లిపోయింది.తీవ్ర గాయాలతో కిందపడిన సురేష్ ఎడమ కాలి పైనుంచి బుల్లెట్ బండి తీసుకెళ్లడంతో కాలు నుజ్జు నుజ్జు అయ్యింది.కాలు విరిగి కేకలు వేస్తున్న సురేష్ పై ఒక వర్గానికి చెందిన యువకులు దాడి చేసి తీవ్రంగా చితక బదారు.ఈ విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాల పాలైన క్షతగాత్రున్ని ఆర్మూర్ ఆస్పత్రికి తరలించారు.ఒక వర్గానికి చెందిన యువకులు దాడి చేసి తీవ్రంగా కొట్టినట్లు మోర్తాడు పోలీస్ స్టేషన్ లో బాధిత కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**భీంగల్,జూన్ 13(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం మజీద్ ఏరియాలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ పవర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు.ఇంటి పరిసరాలలో వాడి పడేసిన కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ డబ్బాలు,పాత కుండలు,టైర్లు,పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ,చికెన్ గున్యా, మలేరియా,ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని అన్నారు. దోమ పుట్టుక గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. బస్టాండ్ వద్ద గల పంచర్ దుకాణంలోని పాత టైర్లను అక్కడి నుండి తరలించి వాటిని దగ్ధం చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అజయ్ పవర్,ఆరోగ్య సూపర్వైజర్లు సయీద్, వలివుద్దీన్,ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆలూర్ బీజేపీ ఓబీసీ అధ్యక్షులుగా నడిశరం మల్లయ్య ఎంపిక



**ఆర్మూర్,జూన్ 13(ప్రజాక్షేత్రం):**ఆలూర్ మండల ఓబీసీ అధ్యక్షులుగా నడిశరం మల్లయ్య పార్టీ నియమిస్తూ నియామక పత్రాన్ని ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించేందుకు ప్రతి నాయకుడు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే పార్టీ బలోపేతంనికి నూతన కార్యవర్గనికి దిశా నిర్దేశం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలూర్ మండల అధ్యక్షులు సూర శ్రీకాంత్, తెలంగాణ బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కొత్తూరు గంగాధర్,డాక్టర్ అరుణ్,ఎస్టి మోర్చా స్టేట్ సెక్రటరీ మహేష్ తదితరులు పాలుగోన్నారు.

## విశాఖ జాప్ భేష్

- **ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం**
- **యూనియన్ సభ్యులకు 15 లక్షలు రూ .ప్రమాద భీమ పత్రాల పంపిణీ**
- **యూనియన్ కార్య కార్యక్రమాలపై సంతృప్తి**
- **అన్ని యూనియన్లకు ఆదర్శప్రాయం అని కితాబు**



**విశాఖపట్నం,జూన్ 13(ప్రజాక్షేత్రం):**జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ విశాఖ యూనిట్ చాలా బేస్ అని,ఎంతో క్రమశిక్షణతో నడుచుకుంటున్నారని, మంచి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని మిగతా యూనియన్లకు ఆదర్శప్రాయమని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్(ఇండియా) ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం అభినందించారు. గురువారం పీఎం పాలెం లో విశాఖ జాప్ యూనియన్ అధ్యక్షులు సింగంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించి బోకే అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం మాట్లాడుతూ విశాఖపట్నంలో యూనియన్ సభ్యులకు 15 లక్షల రూపాయల ప్రమాద బీమా అందజేయడం చాలా అభినందనీయమని , తన చేతి మీదగా పత్రాలు పంపిణీ చేయడం చాలా సంతోషించవలసిన విషయమని కొనియాడారు.అధ్యక్షులు శ్రీనివాస్ ఒక అడుగు ముందుకు వేసి తన సభ్యులకు ప్రమాద బీమా అందజేయడం చాలా మంచి విషయామని, ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ యూనియన్ అధ్యక్షులు సింగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి రవి మీనాక్షి సుందరం ను కలుసుకొని వారిని సత్కరించుకోవడం చాలా అదృష్టమని వారి అనుభవం యూనియన్కి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. వర్కింగ్ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 20 మంది సభ్యులకు 15 లక్షల రూపాయల ప్రమాద భీమా పత్రాల పంపిణీ ఎన్ యు జె ప్రధాన కార్యదర్శి మీనాక్షి సుందరం చేతుల మీదుగా తీసుకోవడం చాలా ఆనందదాయకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు కనక రాజు ఆర్గనైజింగ్ సెక్రెటరీ వడ్డాది వెంకటేష్, జాయింట్ సెక్రెటరీ గురుపూటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సభ్యులకు భీమా పత్రాలు పంపిణీ జరిగింది.



## స్కూల్ ఫీజుకు వాసుపల్లి రూ.5000 చేయూత..

- **కృతజ్ఞతలు తెలిపిన ఎక్స్ వాలంటరీ నూరజాన్**
- **తల్లికి వందనం కి చంద్రబాబు పంగనామాలు**
- **కూటమీ కూతలు... పథకాల్లో కోతలు**
- **ఇదేనా 40 ఏళ్ల అనుభవ పథకాలు! చంద్రబాబు**
- **మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఫైర్**

**విశాఖపట్నం,జూన్ 13(ప్రజాక్షేత్రం):** బడికి వెళ్లే పిల్లలందరికీ 15,000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన నలబై ఏళ్ల ఇండస్ట్రీ చంద్రబాబు తల్లికి వందనం కి పంగనామా పెట్టాడని మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ ఎద్దేవా చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో వాలంటరీ ఉద్యోగం చేసిన మౌలాలి పంజా నూరజాన్ పిల్లల ఫీజుకు వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధులతో రూ. 5000ల నగదు అందజేసి చేయూతనందించారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఉన్న వాలంటరీ ఉద్యోగాలు పీకేసి యువతను రోడ్డున పడేసారన్నారు. పైగా వారి పిల్లలకు నాడు జగనన్న ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో ఆనాడు అమ్మఒడి అందిస్తే దాని పేరును తల్లికి వందనంగా మార్చి పేద వర్గానికి ఆశలు వల వేసి చంద్రబాబు తన దుర్బుద్ధిని మరొకసారి చాటుకున్నాడని మండిపడ్డారు. బడికి వెళ్లే పిల్లలకు నేడు అమ్మఒడి కుంటి సాకులతో నిలిపి వేసి వేలాది మంది తల్లులు ఉసురు పోసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు లేక కనీసం పథకాలు కూడా అందక ఎంతోమంది పేదలు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. తన వద్దకు వచ్చే పేదలు మళ్లీ జగనన్న అధికారంలో ఉంటేనే తమ బతుకులు బాగుపడతాయని కూటమి వచ్చిన ఆరు నెలలకే ప్రజలు విసుగెత్తి చెబుతున్న మాట అని వాసుపల్లి అన్నారు. నీకు 15000 నీకు 15000 అంటూ మభ్యపెట్టి ఇప్పుడు 13000 ఇచ్చి కూడా కరెంట్ బిల్లులు 300 యూనిట్లు దాటాయని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్న పేద కుటుంబాలకు కూడా కుంటుషాకులతో తల్లికి వందనంకు చందనం రాసేసాదని చంద్రబాబుపై వాసుపల్లి గణేష్ కుమార్ నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో సౌత్ బూత్ కమిటీ ప్రెసిడెంట్ & 39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, సత్య, వెంకటి తదితరులు పాల్గున్నారు.



## ఘనంగా మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు

**జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 13(ప్రజాక్షేత్రం):** బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి జన్మదినం సందర్భంగా గజ్వేల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. అనంతరం ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజా నాయకుడు గజ్వేల్ ముద్దుబిడ్డ వంటేరు ప్రతాప్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, తాజా మాజీ వైస్ చైర్మన్ జకీయుద్దిన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా, యువజన అధ్యక్షుడు గడియారం స్వామి చారి,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జేజేల వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, హైదర్ పటేల్, దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్, అల్వాల బాలేష్, మల్లేశం, రహీం, పంబాల శివ, అహ్మద్, వాజిద్, రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, నరేష్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకున్న వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్ నియోజకవర్గంజూన్ 13(ప్రజాక్షేత్రం):** గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తన జన్మదిన సందర్భంగా తెలంగాణ సాధకులు, అభివృద్ధి ప్రధాత, రైతు బాంధవుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.







## జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించిన తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

- **ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్సీ సంపత్ కుమార్**
- **పత్తి పంట విత్తనోత్పత్తి సాగు సమస్యలపై సమీక్ష.**

**జోగులాంబ గద్వాల జిల్లా, జూన్ 13(ప్రజాక్షేత్రం):** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ లోనీ IDOC మీటింగ్ హాల్ లో వ్యవసాయ రైతులతో రైతు సంక్షేమ శాఖ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మరియు తెలంగాణ వ్యవసాయ&రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మెన్ కోదండ రెడ్డి,మరియు కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు.శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుటన్పల్లి గ్రామంలో సాగు పత్తి విత్తనాల పంటలపై ఉత్పత్తి సంబంధిత క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి,రైతుల నుంచి వారి సమస్యలను చైర్మెన్,జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ అధికారులు తెలుసుకున్నారు. తదనంతరం ఉదయం 11:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి,వాటికి పరిష్కారానికి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన రైతుల కోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా రైతు కమిషన్ చైర్మెన్ మరియు సభ్యులని పంపి నేరుగా వ్యవసాయ రైతులతో మాట్లాడం తో రైతులకు న్యాయం చేకూరుతుంది అనే నమ్మకం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ ఫోటో లేకుండానే గద్దర్ అవార్డ్స్ ఆహ్వానపత్రిక!

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):** తెలుగు చలన చిత్ర పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రధానోత్సవంకు సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రిక హాట్ టాపిక్ గా మారింది. శనివారం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ లో గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రధానోత్సం జరుగునుంది. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రిక గద్దర్ ఫోటో లేకుండానే ప్రభుత్వం ముద్రించింది. గద్దర్ అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటో పెట్టకుండా కేవలం అవార్డు చిహ్నం ఫోటోను మాత్రమే ముద్రించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, టీజీఎఫ్ డీసీ చైర్మన్ దిల్ రాజు ఫోటోలతో ఆహ్వాన పత్రికను ముద్రించారు. ఇదే అంశాన్ని ఇప్పుడు ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేరుకే గద్దర్ అవార్డ్స్... కానీ ఫోటోలు మాత్రం కాంగ్రెస్సోళ్లవే అంటూ బీఆర్ఎస్ సోషల్ మీడియా విమర్శల దాడి చేస్తుంది. ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ఎక్కడా పెట్టకపోవడాన్ని ప్రశ్నిస్తున్నారు. అయితే ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫిల్మ్ అవార్డు ఫోటోను పెట్టామని..అదే ప్రధానం కదా అని కాంగ్రెస్ వర్గాలు కౌంటర్ వేస్తున్నాయి. మొత్తం మీద ఇప్పుడు ఈ వ్యవహారం రాజకీయంగా వివాదస్పదంగా మారింది.




**గద్దర్ ను అవమానించడమే-ఎమ్మెల్సీ కవిత**

గద్దర్ సినీ అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటో లేకపోవడం బాధాకరమని..ఈ చర్య ప్రజా గాయకుడు గద్దర్ ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడంగా భావిస్తూ.. తీవ్రంగా ఖండిస్తున్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సందర్భంలో గద్దర్ పేరును జపం చేసే కాంగ్రెస్ సర్కార్..వారి పేరు మీద ఇస్తున్నటువంటి సినీ అవార్డుల ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటో పెట్టకపోవడం బాధకరమన్నారు. కనీసం అవార్డుల పంపిణీ కార్యక్రమంలోనైనా గద్దర్ చిత్రపటాన్ని పెట్టి వారిని గౌరవించాలని కోరుతున్నానని కవిత పేర్కొన్నారు.

## సిద్దిపేట.. అభివృద్ధికి కృషి చేస్తా....

- **ఉమ్మడి మెదక్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రి వివేక్ నియామకం**
- **ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలి**
- **ప్రజల కష్టాలు తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యం**
- **మంత్రి వివేక్ వెంకటస్వామి నీ కలిసిన పూజల హరికృష్ణ**


**సిద్దిపేట జూన్ 13(ప్రజాక్షేత్రం):** సిద్దిపేట అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఉమ్మడి మెదక్ జిల్లా నూతన ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర కార్మిక భూగర్భ గనుల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నియమితులైనందుకు సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువ తో సన్మానం చేశారు. సిద్దిపేట సమస్యలు అభివృద్ధి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి తన



వంతు కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని అన్నారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

## ఎమ్మెల్యే పల్లా త్వరగా కోలుకోవాలని కొండపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు .

**కొమురవెల్లి జూన్ 13(ప్రజాక్షేత్రం):** ఎర్రవల్లి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో గాయపడి సోమాజిగూడ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని కొండపోచమ్మ ఆలయంలో అభిమానులు ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి కృపతో త్వరగా కోలుకోవాలని ప్రజాక్షేత్రంలోకి వచ్చి మరెందరికో తోడ్పాటు అందిస్తూ ధైర్యాన్ని కలిపిస్తూ మరెన్నో కార్యక్రమాలు లో భాగస్వామ్యం కావాలని నాయకులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుడిగె గురవయ్య గౌడ్ మకిలి కనకయ్య, రమేష్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చల పరశురాములు యూత్ అధ్యక్షులు ఉప్పరి సతీష్ మైనార్టీ మండల అధ్యక్షుడు హర్షద్ బుడిగే రమేష్దర్శనం తుక్కోజి కిషన్ , తుక్కోజి అనిల్, మకిలి నవీన్ , కరుణాకర్ పాల్గొన్నారు.




## సీపీఐ నారాయణతో మందకృష్ణ మాదిగ భేటీ

**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):** సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ శుక్రవారం తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. సుమారు గంటసేపు ఎస్సీ వర్గీకరణ, చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లు, కులగణన మొదలైన అంశాల గురించి ఇరువురు చర్చించారు. ప్రస్తుతం దేశంలో క్లిష్ట పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవశ్యకత ప్రజాస్వామిక వాదులపై ఉన్నదని గుర్తు చేసుకున్నారు. చిన్నచిన్న అంశాలను పక్కన పెట్టి, భిన్నాభిప్రాయాలు గౌరవిస్తూనే విశాల ప్రజా ఆకాంక్షల మేరకు కలిసి పనిచేయాల్సిన అవసరముందని నారాయణ గుర్తు చేశారు. అంతే కాకుండా మందకృష్ణ మాదిగను పద్మశ్రీ అవార్డ్ వరించినందుకు గాను ఈ సందర్భంగా నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. పద్మ శ్రీ అవార్డు పట్ల గతంలో భిన్నమైన అభిప్రాయం వుండేదని, కానీ పద్మశ్రీ అవార్ట్ ను మందకృష్ణకు ఇవ్వడం వల్ల ఆ



అవార్డుకే గౌరవం వచ్చిందన్నారు. ఇదే విషయాన్ని గతంలో మీడియా ముందు కూడా తాను మాట్లాడినట్లు నారాయణ గుర్తు చేశారు. నమ్మిన ఆశయం, ఎత్తుకున్న ఎజెండా, మూడు దశాబ్దాల పాటు అలుపెరగని పోరాట ఫలితమే ఈ పద్మశ్రీ అవార్డ్ అని నారాయణ కొనియాడారు.



## యాదవులను మోసం చేసిన మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



- **చనిపోయిన ఒక్క గొర్రెకు అయినా ఇన్సూరెన్స్ ఇచ్చారా**
- **యాదవులు గొర్రెల కోసం కట్టిన డిడిలు వాడుకున్నది మీరు కాదా**
- **ఇతర కులాలకు ఏసీ ఫంక్షన్ హాల్లు యాదవులకు మాత్రం రేకుల షెడ్ల**

**చిన్నకోడూర్ ,జూన్ 13(ప్రజాక్షేత్రం):** గత ఇరవై ఏండ్లు గా సిద్దిపేట నియోజకవర్గనీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు యాదవులను మోసం చేస్తూ నట్టేట ముంచారని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం. మహేందర్ యాదవ్ మండపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న సిద్దిపేట నియోజకవర్గ శ్రీకృష్ణ యాదవ్ ఫంక్షన్ హాల్ లో పాలకవర్గం ఏర్పాటు చేసిన పదవ తరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థుల సత్కార కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొర్రెల డీడీలు వాపస్ ఇచ్చి యాదవులను మోసం చేసిందని మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. అంతే కాకుండా గత 20 ఏళ్లుగా సిద్దిపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ మంత్రి ,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు .రెండుసార్లు మంత్రిగా కొనసాగి యాదవుల ఓట్లు దండుకొని యాదవులకు మాత్రం కనీసం ఒక కౌన్సిలర్ టికెట్ అయినా లేదా ఒక జెడ్పిటిసి టికెట్ అయినా ఇవ్వకుండా యాదవులను మోసం చేసింది కాదఅని ప్రశ్నించారు.గత మీ ప్రభుత్వ హయాంలో యాదవులు విద్యావంతులైతే ఎదురు తిరిగి ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో యాదవులు గొర్రెలు కాసుకొని బ్రతకాలని ప్రతి యాదవ సభ్యుల నుండి డిడి ల పేరుతో ఒక్కో డి డి కి సుమారు 35 వేల రూపాయలు కట్టించుకుని గొర్రెల రీసైక్లింగ్ పేరుతో యాదవుల పేరుతో దళారులు, మీ బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు దండుకున్నారు తప్ప యాదవులకు మాత్రం ఒరిగిందేమీ లేదన్నారు.చనిపోయిన ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ కల్పిస్తామని చెప్పిన గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క గొర్రె కైనా ఇన్సూరెన్స్ ఇచ్చారని నిలదీశారు. నియోజకవర్గంలో కొన్ని కులాలకు ఏసీ ఫంక్షనల్ నిర్మించి ఇచ్చారని యాదవులకు మాత్రం రేకుల షెడ్లే దిక్కు అయినాయి అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డి డి లు కట్టించుకొని వాటిని పక్క దారిపట్టించి గొర్రెలు ఇవ్వక మోసం చేసి అడ్డగోలుగా అవినీతి కి పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే యాదవులపై చిత్త శుద్ధి తో గొర్రెల స్కిం పై జరిగిన అవినీతి విచారణ కు ఆదేశించి డిడి లు వాపస్ ఇప్పించి యాదవులను ఆదుకుదాన్నారు ఇప్పటికైనా తన అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లుడు రాజకీయాలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జయంత్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్, ఎగుర్ల.రాములు, కర్రె.మధు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరాలి...

- ఎమ్మార్పీఎస్ నీ వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సంస్థాగతంగా మరింత బలోపేతం చేద్దాం...
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ...
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ..

**కొడంగల్ జూన్ 13(ప్రజాక్షేత్రం):** శుక్రవారం ఎమ్మార్పీఎస్ కొడంగల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, వికారాబాద్ జిల్లా ఇంచార్జి, గట్టగల్ల ప్రశాంత్ మాదిగ, హాజరయ్యారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, ఆ సమావేశంలో మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మలు నిర్మించి ఘనంగా జెండా ఆవిష్కరణ చేయాలని సూచించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ మరియు ఉప కులాల న్యాయమైన డిమాండ్ ఐనా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసి, ఎందరో మాదిగ అమరులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేసి జాతి కోసం నిలిచారు వారి త్యాగం వెలకట్టలేనిది అన్నారు. వారి త్యాగం ద్వారానే నేడు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించాం అన్నారు. ఎమ్మార్పీఎస్ అనేక సామాజిక హంశాలపై పోరాటం చేసి ప్రజలకి సంక్షేమ పథకాలు అందేలా చేసిన ఘనత ఎమ్మార్పీఎస్. మంద కృష్ణ మాదిగ కె దక్కింది అన్నారు. ఆరోగ్య, వికలాంగుల పెన్షన్లు, వితంతువుల పెన్షన్లు, బియ్యం కోట పెంపు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ, మహిళల పరిరక్షణకై ఫాస్ట్ ట్రాక్కోర్టల్ల ఏర్పాటు, లాంటి అనేక ఉద్యమ ఉద్యమాలకు నంది పలికారు మంద కృష్ణ మాదిగ ... జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం నాడు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సమాజం కోసం చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను అన్ని వర్గాల ప్రజలకు చేరవేయాలని కోరారు. దండోరా ఉద్యమానికి సమాజం సహకారం చాలా ఉందని అన్నారు. కొడంగల్ నియోజక వర్గ స్థాయి ముఖ్య నాయకులకు వివరించారు, అంతిమంగా జులై 7న అన్ని గ్రామాల్లో పండగ వాతావరం రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రకాష్ మాదిగ, జిల్లా కార్యదర్శి ఆర్,అంజి మాదిగ, కొడంగల్ ఇంచార్జి జి,రవి కుమార్ మాదిగ, దౌల్తాబాద్ మండల ఇంచార్జి డప్పు మహేందర్ మాదిగ, దుధ్యల మండల ఇంచార్జి రవి మాదిగ, బొమరాస్పేట్ మండల ఇంచార్జి ప్రకాష్ మాదిగ, కొడంగల్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకులు కె,మధు మాదిగ, కె, కృష్ణ మాదిగ, వెంకట్ మాదిగ, అంజి మాదిగ, మల్లేష్ మాదిగ, మహేష్ మాదిగ, నరేందర్ మాదిగ, సురేష్ మాదిగ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పఠాన్‌కోట్ లో ఆర్మీ హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

**న్యూఢిల్లీ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

పంజాబ్‌లోని పఠాన్‌కోట్ లో భారత వైమానిక దళానికి చెందిన హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయింది. నంగల్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హాలెడ్ గ్రామంలో శుక్రవారం ఉదయం వాయుసేన హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్ అయ్యిందని.. అయితే, ఎటువంటి ప్రమాదం జరగలేదని ప్రాథమిక నివేదికలు తెలిపాయి. పఠాన్‌కోట్ వైమానిక దళ స్టేషన్ నుండి బయలుదేరిన హెలికాప్టర్ సాంకేతిక లోపం తలెత్తడంతో అత్యవసర ల్యాండింగ్ అయినట్లు సమాచారం. ముందు జాగ్రత్తగా ఓ ఖాళీ ప్రదేశంలో సురక్షితంగా ల్యాండింగ్ చేశారు. హెలికాప్టర్ దిగుతున్న దృశ్యాన్ని చూసిన గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని గుమిగూడారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# ఎలా బతికానో నాకే తెలియట్లేదు మొత్తం కళ్ల ముందే జరిగింది: 'మృత్యుంజయుడు' విశ్వాస్

- మీడియాతో మాట్లాడిన విమాన ప్రమాద మృత్యుంజయుడు
- వెనుక సీట్లోనే రూపానీ ఉన్నారట!

**అహ్మదాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడి యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాడు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతడు, విమాన ప్రమాదం గురించి మీడియాతో మాట్లాడాడు. ఎలా బతికానో తనకే అర్థం కాలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తనతో మాట్లాడరని, ఘటన గురించి అడిగారని తెలిపాడు. "విమానం కూలగానే నేను కూర్చున్న సీటు హాస్టల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పడింది. నేనేం దూకలేదు. నా సీటు ఊడడం వల్ల దూరంగా ఎగిరిపడ్డా. అప్పుడు బయటకు వచ్చేందుకు ప్రయత్నించా. ఎదురుగా ఒక భవనం గోడ కనిపించింది. దాని పక్క నుంచి బయటకు వచ్చా. నేను ఎలా బతికానో నాకు తెలియదు. మంటలు చెలరేగినప్పుడు నా ఎడమ చేయి కాలిపోయింది. ఆ తర్వాత నన్ను ఆస్పత్రిలో చేర్చారు. వైద్యులు నన్ను బాగా చూసుకుంటున్నారు" అని తెలిపాడు. "విమానం కూలిన ఘటన గురించి ప్రధాని మోదీ నన్ను అడిగారు. అదంతా నా కళ్ల ముందే జరిగింది. నేను ఎలా ప్రాణాలతో బయటపడ్డానని నమ్మలేకపోయాను. నేను కూడా చనిపోయానని అనుకున్నాను. కానీ నేను కళ్లు తెరిచేసరికి శిథిలాల మధ్య ఉన్నా. చుట్టూ మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. భయంతో అక్కడి నుంచి మెల్లగా బయటకు వచ్చాను" అని చెప్పాడు.



# జూలైలో సర్పంచ్ ఎన్నికలు

- మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు
- స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- జూలైలో సర్పంచ్ ఎన్నికలు ఉంటాయన్న మంత్రి సీతక్క వెల్లడి
- త్వరలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం

**తెలంగాణ బ్యూరో జూన్ 13(ప్రజాక్షేత్రం):**





తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోంది. ఈ దిశగా కసరత్తును ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. మహబూబాబాద్ జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర మంత్రి సీతక్క చేసిన ప్రకటన ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. జూలై నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ, "రాబోయే జూలై నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నాం. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది" అని తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని, ఇందుకోసం పార్టీలోని పాత, కొత్త నేతల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదివరకే పలుమార్లు ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వివిధ జిల్లాల నేతలతో జరిగిన సమావేశాల్లో జూలైలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించినట్లు సమాచారం.

# రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు


**హైదరాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్రం):**

నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర వెల్లడించింది. శనివారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్క కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు, పిడుగులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల మేరకు ఈదురు గాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈమేరకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.



# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జూన్ 13(ప్రజాక్షేత్ర)::** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన ఛాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.



# టీబి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం..

**ఎం ఎల్ హెచ్ పి శివ కిషోర్ రెడ్డి...**



**నంగునూరు జూన్ 13(ప్రజాక్షేత్రం):** టిబి వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని నర్మెట పల్లె దావకాన ఎం ఎల్ హెచ్ పి శివ కిషోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నర్మెట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందస్తుగా టిబి వ్యాధిని గుర్తించడం వల్ల వారికి సరైన సమయంలో చికిత్స అందుతుందన్నారు. సకాలంలో వ్యాధినిగుర్తించి వైద్యం చేస్తే ఇతర వ్యాధులు రాకుండా నయం చేయవచ్చన్నారు. గ్రామాల వారిగా క్షేత్రస్థాయిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి స్థానికంగానే అన్ని పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాల్లో మధుమేహం, హెచ్ఐవి, క్యాన్సర్, గుండె, కిడ్నీ, కాలేయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించవచ్చు అన్నారు. వ్యాధిని గుర్తించిన వారికి సకాలంలో పరీక్షలు చేసి వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చుని తెలిపారు. ఆహారపు అలవాట్ల ను పాటిస్తూ మద్యం, ధూమపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా టీవీ వ్యాధిని నివారించవచ్చని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం వలన టీబీ వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని తెలిపారు. టీబి నివారణ కోసం ప్రభుత్వం ముక్తి భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురికి టీబి, షుగర్ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీవీ యూనిట్ సూపర్వైజర్ రాజు, హెచ్ ఇ వో స్వామి, హెల్త్ అసిస్టెంట్ లింగం,ఏ ఎన్ ఎం మంజుల, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి ఆశ వర్కర్లు పాల్గొన్నారు



# కలెక్టరమ్మ.. ఆ తహసీల్దార్ బారి నుంచి కాపాడాలని బాధిత కుటుంబాల ఆందోళన

**కరీంనగర్, జూన్ 13(ప్రజాక్షేత్రం):**

రెవెన్యూ అధికారులు ఆగడాలు రోజురోజుకు శృతిమించుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు వెంటవెంటనే పరిష్కరించాలంటూ ఉన్నతాధికారులు నిత్యం ఆదేశిస్తున్నా, వాటిని తోసి రాజంటూ కొత్త సమస్యలు సృష్టిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. తమ సమస్యలపై ఉన్నతాధికారులను ఆశ్రయిస్తే వ్యక్తిగతంగా సూచించినా, స్థానిక అధికారులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని బాధితులు వాపోతున్నారు. దీంతో విధిలేక కలెక్టర్ వద్దకొచ్చి తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. అయినా పరిష్కార మార్గం లభించకపోతే, రోడ్లపై నిరసనలకు దిగుతున్నారు. తాజాగా శుక్రవారం కూడా ఇదే తరహా సమస్యపై మరో రెండు రైతు కుటుంబాలు కలెక్టరేట్ ఎదుట రోడ్డుపై ఆందోళనకు దిగాయి. భూమి రిజిస్ట్రేషన్ చేయమంటే సెటిల్ చేసుకోమని ఒత్తిడి చేస్తూ, బెదిరింపులకు గురిచేస్తున్న అధికారిపై చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలంటూ, ఆ కుటుంబాలు తమ భూమి పట్టా కాగితాలతో రోడ్డుపై బైఠాయించాయి. చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన చిట్టెల మైసవ్వ, చిట్టెల రాములు అనే రైతులు కలెక్టర్ ఆదేశించినా న్యాయం జరగటం లేదని, ఇతరులకు విక్రయించిన తమ భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా తమను బెదిరిస్తూ, మానసికంగా వేధిస్తున్నాడని, కలెక్టరమ్మ.. మాకు న్యాయం చేయాలంటూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రధాన ద్వారం ఎదుట ఆందోళనకు దిగారు. చిగురుమామిడి గ్రామంలోని తమ కుటుంబాలకు చెందిన 853 సర్వేనెంబర్‌లో రెండెకరాల ముప్పై ఏడు గుంటల భూమిని విక్రయించగా, ఈఏడాది మార్చి 28న స్లాట్ బుక్ చేయగా, ఈ భూమిపై ఫిర్యాదులు వచ్చాయంటూ రిజిస్ట్రేషన్ నిలిపేశాడని బాధితురాలి కుమారుడు చిట్టెల కిష్టయ్య తెలిపాడు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, అన్ని డాక్యుమెంట్లను పరిశీలించి వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలంటూ ఆదేశించారని, దీంతో ఏప్రిల్ 23న స్లాట్ బుక్ చేసుకొమ్మని చెప్పగా రిషెడ్యూల్ చేసుకున్నామని, మరునాడు కార్యాలయానికి వెళ్తే మాతంగి తిరుపతి అనే వ్యక్తి మీభూమిపై ఫిర్యాదు చేశాడు. రిజిస్ట్రేషన్ చేయం అంటూ మళ్ళీ పాతకథే చెప్పుకొచ్చాడని, కలెక్టర్ వద్దకెల్దామంటూ తమను కరీంనగర్ తీసుకొచ్చి తనొక్కడే లోనికి వెళ్ళి మేడం ఆపమన్నది అంటూ చెబుతున్నటు వాపోయాడు. నేను సెటిల్మెంట్ చేస్తే తప్ప మీకు భూమి రిజిస్ట్రేషన్ కాదు అంటూ ఖరాఖండిగా చెబుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణిలో నాలుగుసార్లు కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తే తహసీల్దార్‌ను చివాట్లు పెట్టిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని, తననే మేడం తో తిట్టిపిస్తారా మీ సంగతి వహిస్తానంటూ, బెదిరిస్తున్నాడని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. తన తల్లి రెండు కిడ్నీలు చెడిపోతే వైద్యచికిత్సల కోసం ఉన్న భూమి విక్రయించినట్లు, కొనుగోలు చేసిన రైతు పేర రిజిస్ట్రేషన్ చేసేందుకు తహసీల్దార్ తమను ముప్పుతిప్పలు పెడుతున్నాడంటూ బాధిత కుటుంబ సభ్యులు బావురుమన్నారు. కలెక్టరమ్మ కనికరించి మాకు న్యాయం చేస్తూ, సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వైద్యచికిత్స అందక తన తల్లికి ఏదైనా జరిగితే అధికారులు బాధ్యత వహించాలని బాధిత కుటుంబ సభ్యులు తేల్చి చెప్పారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో వర్గాలను చూసి కేసులు: కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**రాజేంద్రనగర్ జూన్ 13(ప్రజాక్షేత్రం):** దళితుల పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తోందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. మూడు రోజుల క్రితం రాజేంద్ర నగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి, అత్తాపూర్ డివిజన్ పరిధిలో జంతు కళేబరాలు తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నందుకు భగజంగ్ దళ్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేసి చంచల్ గూడా జైలుకు తరలించడం అన్యాయం అన్నారు. జైల్లో ఉన్న కార్యకర్తలను ఇవాళ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ములాఖాత్ అయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన పోలీసులు ఒక వర్గం వారిపై కేసులు పెట్టి అవతలి వర్గం వారిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం అని స్థానిక ఎమ్మెల్యే అవతలి వర్గం వారికి వత్తాసు పలకడం అవివేకం అన్నారు. ఈ ఘటనకు సంబంధం లేని వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారం ఉన్నన్ని రోజులు ఇంతేనని, మైనార్టీలు ఏ తప్పుచేసినా అన్ని మాఫీ అవుతాయని ఆరోపించారు. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకున్న తప్పేనని జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.






# బాలయ్య సినిమాకు భారీ డిమాండ్

బాలయ్య బాబు 'అఖండ2' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తోంది. ఈ నేపథ్యంలో సినిమా టీం ఓటీటీ డీల్ క్లోజ్ చేసే పనిలో నిమగ్నమైనట్లుగా తెలుస్తోంది. ఈ సినిమాని అమెజాన్ ప్రైమ్ కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరుస్తోంది. అయితే నిర్మాతలు మాత్రం ఏకంగా 80 కోట్ల రూపాయలు ఈ సినిమాకి కోట్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అఖండ విజయం, ఈ సినిమా మీద ఉన్న హైప్ తో ఆ రేంజ్ బడ్జెట్ కూడా పెడుతున్నాం కాబట్టి కచ్చితంగా 80 కోట్లకు తగ్గితే సినిమా ఇచ్చే ప్రసక్తి లేదని తెలిసి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఇక బోయపాటి శ్రీను డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో బాలకృష్ణకు విలన్ పాత్రలో ఆది పినిశెట్టి కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమా మీద అమాంతం అంచనాలు పెంచేసింది.

## లేడీ డాన్ పాత్రలో అనుష్క



కార్తీ హీరోగా నటించిన 'ఖైదీ' సినిమా తెలుగు, తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాని డైరెక్ట్ చేసిన లోకేష్ కనగరాజ్ భారీ ప్రశంసలు అందుకున్నాడు. ఈ సినిమా సీక్వెల్‌గా 'ఖైదీ 2' తెరకెక్కుతున్న విషయం ఇప్పటికే సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమని, 'విక్రమ్', 'లియో' వంటి సినిమాలతో లింక్ ఉంటుంది. అయితే ఈ సీక్వెల్‌లో స్వీటీ అనుష్క శెట్టి కీలక పాత్రలో కనిపించనున్నారనే వార్త ఇప్పుడు సంచలనం రేపుతోంది. అనుష్క శెట్టి లేడీ డాన్‌గా ఎంట్రీ ఇవ్వడం సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. బాహుబలి, రుద్రమదేవి, భాగమతి వంటి చిత్రాలతో తన నటనా ప్రతిభను చాటిన అనుష్క, ఈ పవర్‌ఫుల్ రోల్‌లో ఎలా మెస్మరైజ్ చేస్తుందో చూడాలి. లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్ అంటేనే ఒక గ్రిప్పింగ్ నరేషన్, ఊహించని ట్విస్టులు, బలమైన క్యారెక్టరైజేషన్స్. 'ఖైదీ 2' కూడా ఈ యూనివర్స్‌లో భాగమైనందున, అనుష్క పాత్ర ఎల్‌సీయూలోని ఇతర కీలక పాత్రలతో ఎలా కనెక్ట్ అవుతుందనేది ఆసక్తికరంగా ఉంది.



## బన్నీ వంగా మూవీ క్యాన్సిల్..?

సినీ పరిశ్రమలో ఒక్కోసారి ఊహించని ట్విస్ట్‌లు అభిమానులను షాక్‌కు గురిచేస్తాయి. ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో రాబోతున్న భారీ పాన్‌ఇండియా సినిమా "స్పిరిట్". అయితే ఇటీవలే ఈ సినిమా డైరెక్టర్ సందీప్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె తప్పించి, ఆమె స్థానంలో యంగ్ సెన్సేషన్ తృప్తి డిమ్రిని తీసుకున్నాడు. అదే సమయంలో దీపికా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో డైరెక్టర్ అట్లీ రూపొందిస్తున్న భారీ సినిమాలో ఛాన్స్ కొట్టేసి సందీప్ షాక్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో సందీప్ వంగా, అల్లు అర్జున్‌ల సినిమా క్యాన్సిల్ అయినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో అల్లు అర్జున్ సందీప్ సినిమా చేయబోతున్నారు అన్న విషయం తెల్సిందే. అయితే దీపికా స్పిరిట్ నుంచి ఔట్ అయ్యి, అట్లీఅల్లు అర్జున్ ప్రాజెక్ట్‌లో చేరడంతో ఈ సందీప్ సినిమాపై ప్రశ్నార్థకం ఏర్పడింది. అయితే అల్లు అర్జున్ విషయంలో సందీప్ రెడ్డి వంగా కొంచం హర్ట్ ఆయనట్లు సమాచారం. అందుకే అల్లు అర్జున్ తో సినిమాని క్యాన్సిల్ చేశాడు అని సినీ వర్గాల్లో టాక్ నడుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్ అధికారికంగా క్యాన్సిల్ అయినట్లు ఎలాంటి ధృవీకరణ లేనప్పటికీ, ఈ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది.

## త్రివిక్రమ్ సినిమాలపై నాగవంశీ పోస్ట్

'తన అప్‌కమింగ్ సినిమాల విషయంలో టాలీవుడ్ గురూజీ, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. భారీగా ప్లాన్ చేస్తున్నాడు. టాప్ హీరోలతో మల్టీస్టారర్ ప్లాన్ చేస్తున్నారు. ఈసారి గురూజీ దెబ్బకు ఇంటర్నేషనల్ బాక్సాఫీస్ బద్దలవడం ఖాయం' కొన్ని రోజులు సినీ సర్కిల్స్‌ను చుట్టేస్తున్న వార్తలివి. తాజాగా వీటిపై డైరెక్టర్ నాగవంశీ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. త్రివిక్రమ్ చేతిలో ప్రస్తుతం రెండు ప్రాజెక్ట్‌లు ఉన్నట్లు చెప్పారు. అందులో ఒకటి వెంకటేశ్‌తో చేయనున్నారని.. మరొకటి ఎన్టీఆర్‌తో తెరకెక్కించనున్నారని తెలిపారు. అవి కాకుండా, వేరే హీరోలతో ఆయన సినిమాలు చేస్తున్నట్లు వస్తోన్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని నాగవంశీ వెల్లడించారు. త్రివిక్రమ్‌కు సంబంధించి మరేదైనా ప్రాజెక్ట్ ఫిక్స్ అయితే తానే స్వయంగా ప్రకటిస్తానని నాగవంశీ తెలిపారు. గతేడాది విడుదలైన 'గుంటూరు కారం' తర్వాత త్రివిక్రమ్.. తన తదుపరి ప్రాజెక్ట్‌లపై దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే పలువురు స్టార్ హీరోలతో ఆయన సినిమాలు చేయనున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. రామ్‌చరణ్, అల్లు అర్జున్ వంటి హీరోల పేర్లు వినిపించాయి. ఈ క్రమంలోనే ఆయా వార్తలకు చెక్ పెడుతూ తాజాగా నాగవంశీ పోస్ట్ పెట్టారు. ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రానున్న సినిమాపై అంచనాలు పెంచుతూ బుధవారం నాగవంశీ ఆసక్తికర పోస్టులు పెట్టారు. కార్తికేయుడి పద్యాన్ని ఆయన ఎక్స్ వేదికగా షేర్ చేశారు.





## మరో మూవీకి పవన్ గ్రీన్ సిగ్నల్..

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన సినీ ప్రయాణంలో ఎప్పటిలాగే జోరు చూపిస్తున్నారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూనే.. మరోవైపు వరుస సినిమాలతో అభిమానులను అలరిస్తున్నారు. ఇటీవలే 'ఓజి', 'హరిహర వీరమల్లు' సినిమాల షూటింగ్‌ను పూర్తి చేసిన పవన్, ప్రస్తుతం హరీష్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సినీ వర్గాల సమాచారం. స్టైలిష్ ఫిల్మ్‌మేకర్‌గా పేరొందిన సురేందర్ రెడ్డి దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ మరో సినిమాకు సిద్ధమవుతున్నారని టాక్ వినిపిస్తోంది. 'కిక్', 'రేసుగుర్రం', 'సైరా నరసింహా రెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్‌లతో తన సత్తా చాటిన సురేందర్ రెడ్డి ఈసారి పవన్‌తో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమా షూటింగ్ 2026లో ప్రారంభం కానుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. పవన్ ప్రస్తుతం 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్, రాజకీయల్లో బిజీగా ఉండడంతో సురేందర్ రెడ్డి సినిమాకి 2026లో డేట్స్ కేటాయించే అవకాశం ఉంది. ఈ సినిమాని ఎస్.ఆర్.టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించనున్నట్లు తెలుస్తోంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330